







## 'తాల్' ఉగాది 'సప్త'హానికి సన్నాహాలు




లండన్: తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) సప్త వార్షిక ఉగాది వేడుకలకు సన్నద్ధమౌతున్నది. ఇందుకోసం వేదిక ఖరారు చేసింది. లండన్‌లోని న్యూహామ్ టౌన్‌హాలులో ఏప్రిల్ 2, శనివారం రోజు ఉగాది ఉత్సవాలను నిర్వహించనున్నట్లు 'తాల్' ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యునైటెడ్ కింగ్‌డమ్ (యుకే) పరిధిలోని తెలుగువారు ప్రతీ ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలాగే 'టాలెంట్ హంట్' వంటి పలు ఆసక్తికర పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 'టాలెంట్ హంట్' వేదికగా తెలుగువారు తమ ప్రతిభను ప్రదర్శించే వీలున్నదని చెప్పారు. ఆసక్తి గలవారు మార్చి 12, మధ్యాహ్నం 2-4 గంటల మధ్య టీసీసీ, ఎల్‌ఐటీఈ కాలేజ్, 61 క్రాన్‌బ్రూక్ రోడ్, ఇల్‌ఫ్రాడ్ ఎస్సెక్స్ ఐజీఐ 4పీజీ-చిరునామాలో సంప్రదించాలని సూచించారు. అలాగే తెలుగు సమాజానికి సేవ చేస్తున్న విశిష్ట వ్యక్తులను గుర్తించి ఏటా అందజేస్తున్న 'లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు'కి దరఖాస్తులు కోరుతున్నామని, నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.